వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- సీజీఆర్‌ఎఫ్ చైర్మన్ కే తిరుమల్‌రావు
- జమ్మికుంటలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

విద్యుత్ వినియోగదారుడి నుంచి దరఖాస్తు తీసుకుంటున్న సీజీఆర్‌ఎఫ్ చైర్మన్, తదితరులు

జమ్మికుంట, మార్చి13: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీజీఆర్‌ఎఫ్ పనిచేస్తున్నదని, సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని సీజీఆర్‌ఎఫ్ చైర్మన్ కే తిరుమల్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం జమ్మికుంట మండలంలోని తనుగుల సబ్ స్టేషన్ ఆవరణలో హుజూరాబాద్ డీఈ లక్ష్మారెడ్డి, జమ్మికుంట ఏడీ రాజేందర్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. చైర్మన్‌తో పాటు సభ్యుడు చరణ్‌దాస్(ఫైనాన్స్), ఇండిపెండెంట్ సభ్యుడు నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను విన్నవించారు. అర్జీలు పెట్టారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు రాలేదని వినియోగదారులు చెప్పారు. వివిధ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించిన సభ్యులు, అక్కడికక్కడే కొన్నింటిని పరిష్కరించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, వినియోగదారులతో అధికారులు, సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. ఫిర్యాదులుంటే చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేస్తామని చెప్పారు. సేవల్లో జాప్యం, పొరపాట్లు లేకుండా చూస్తామని తెలిపారు. గృహజ్యోతి కింద జీరో బిల్లు రాని వినియోగదారులు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 200 యూనిట్లకు లోబడి ఉంటే బిల్లు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట టౌన్ ఏఈ సురేశ్వరాచారి, రూరల్ ఏఈ బాదెల రమేశ్, ఇల్లందకుంట ఏఈ బూడిద రమేశ్, తనుగుల ఏఈ రవీందర్, వీణవంక, చల్లూరు ఏఈలు త్రిమూర్తి, సత్యనారాయణరెడ్డి, ఎస్‌ఈలు, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ బోయినపల్లి మాధవి

ఆరోగ్యంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి

- ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ బోయినపల్లి మాధవి

హుజూరాబాద్ టౌన్, మార్చి13: యువతులు, స్త్రీలు తమ ఆరోగ్యంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ బోయినపల్లి మాధవి సూచించారు. బుధవారం హుజూరాబాద్ పట్టణంలోని మాతృశ్రీ డిగ్రీ, పీజీ కళాశాలలో ఆమె ఆధ్వర్యంలో యువతులకు ఆరోగ్యంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బోయినపల్లి మాధవి.. విద్యార్థినులకు గర్భాశయ వ్యవస్థ నిర్మాణం, పని చేసే పద్ధతి, నెలసరి రోజుల్లో వచ్చే సమస్యలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినుల సందేహాలకు సమాధానం ఇచ్చారు. అలాగే ప్రతిమ ఫౌండేషన్ ఉచిత ఉపాధి నైపుణ్య అభివృద్ధి కేంద్రాల్లోని కోర్సుల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రతిమ వైద్య విజ్ఞాన సంస్థకు చెందిన వైద్యులు రమ్య, శ్రీలేఖ, మాతృశ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, కరస్పాండెంట్లు ఇంద్రసేనారెడ్డి, నర్సింహారెడ్డి, అధ్యాపక బృందం, ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం బృందం ప్రతినిధులు కౌశిక్, గీతారెడ్డి, ఆర్గనైజర్ విక్రమ్, విద్యార్థినులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయండి

- కలెక్టరేట్ ఎదుట హమాలీ కార్మికుల ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న హమాలీ కార్మికులు

కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 13 : తమకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ హమాలీ కార్మికులు కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగారు. ఏఐటీయూసీ అనుబంధ విభాగం జిల్లా హమాలీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధర్నాలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కటికరెడ్డి బుచ్చన్న, టేకుమల్ల సమ్మయ్య పాల్గొని మాట్లాడారు. అసంఘటిత రంగ కార్మిక విభాగం పరిధిలోకి వచ్చే హమాలీ కార్మికులను ఒకే గొడుగుకింద తెచ్చి సంక్షేమ బోర్డు ప్రకటించాలని కోరారు. అర్హులైన ప్రతి హమాలీ కార్మికుడికి ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి అందజేయాలని కోరారు. ఇతర రాష్ర్టాల నుంచి వలస వస్తున్న హమాలీలను ఆపి, స్థానికులకే అవకాశం కల్పించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ ఏవో గడ్డం సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో ఏఐటీయూసీ నాయకులు కాశెట్టి లక్ష్మయ్య, గాండ్ల రమేశ్, పిట్టల శ్రీనివాస్, జక్కుల ఆగయ్య, పర్శరాములు, శ్రీనివాస్, నర్సయ్య, ఒరుసు కొమురయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

BIRTH CHANGE

★భూక్య రమేష్ S/o శంకర్ R/o H.No. 1-67/2, బట్వంతల్ తేర్లుమద్ది, తేర్లుమద్ది, మం|| ముస్తాబాద్, జి|| రాజన్న సిరిసిల్ల గారికి చెందిన L8031836 నెంబర్ గల పాస్‌పోర్ట్ మీద పుట్టిన తేదిని 01-01-1989 నుండి 20-08-1995 గా మార్చబడినది అని తెలియజేస్తున్నాము.
NTK-00000

CHANGE OF NAME

★I, VANGALA NARSIMHULU, R/o. 4-48/1, Gollakunta, Akkannapet, Siddipet, TS. Changed My Name as VANGALA NARSIMHA REDDY, S/o. Vangala Raji Reddy.
NT-328404

★I, CHITUKURI ANIL KUMAR, R/o. 8-17, Kothapally H, Karimnagar, TS. Changed My Name as CHITUKURI ANIL, S/o. Chitukuri Kanakaiah.
NT-328404

★I, KURIKYALA CHANDRA SHEKAR, R/o. 3-11, Jaina, Dharmapuri, Jagityal, TS. Changed My Name as KUDIKYALA CHANDRA SHEKAR, S/o. Chendraiah.
NT-328404

★I, MALLARAM SHANKAR BABU, R/o. 2-15/1, Moodapalli, Rajanna Sircilla TS, have Changed My Name as MAILARAPU SHANKAR, S/o. Mallaram Mallaiah.
NT-328404

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

మారం జగదీశ్వర్‌ను సత్కరిస్తున్న జిల్లా టీఎన్జీవో నాయకులు, ఉద్యోగులు

టీఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షుడికి ఘన సత్కారం

కొత్తపల్లి, మార్చి 13 : టీఎన్జీవోల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికై మొదటిసారిగా జిల్లాకు వచ్చిన మారం జగదీశ్వర్‌ను జిల్లా టీఎన్జీవోల ఆధ్వర్యంలో బుధవారం ఘన స్వాగతం పలికి సత్కరించారు. అలాగే టీఎన్జీవోల సంఘ భవనం ఎదుట పటాకులు కాల్చి, మిఠాయిలు పంచి సంబురాలు జరుపుకొన్నారు. టీఎన్జీవో సంఘ భవనంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, మారం జగదీశ్వర్ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. సన్మాన గ్రహీత మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, జిల్లాకు చెందిన తాను టీఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడం గర్వంగా ఉందని, ఇక్కడి ఉద్యోగులు, నాయకుల ఆత్మీయ సత్కారం మరువలేనిదన్నారు. ఉద్యోగుల సమస్యలపై పోరాడి వాటిని సాధించేందుకు కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, అసోసియేట్ అధ్యక్షుడు రాగి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్‌రెడ్డి, అర్బన్ అధ్యక్షుడు సర్దార్ హర్మీందర్‌సింగ్, రూరల్ అధ్యక్షుడు మారుపాక రాజేశ్ భరద్వాజ్, జిల్లా మహిళా జేఏసీ చైర్‌పర్సన్ ఇరుమల శారద, సబిత, సునీత, విజయలక్ష్మి, నాయకులు నేరెళ్ల కిషన్, సుమంత్‌రావు, మల్కా రాజేశ్వరరావు, జగన్‌గౌడ్, కొండయ్య, రాజేంద్రప్రసాద్, అభిషేక్‌రెడ్డి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి పాల్గొన్నారు.

ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి

కమాన్‌చౌరస్తా/ హుజూరాబాద్‌టౌన్/ వీణవంక, మార్చి13: తొలి కవయిత్రిగా పేరుపొందిన ఆతుకూరి మొల్లమాంబ 584వ జయంతి వేడుకలను బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. నగరంలోని కరీంనగర్ శాలివాహన (కుమ్మరి) జిల్లా సంఘం కార్యాలయంలో మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు నార్తపురం చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి కోరేపు సత్యనారాయణ నాయకులు పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణంలో ఆమె విగ్రహానికి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధికాశ్రీనివాస్, వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మలాశ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కుమ్మరుల కోసం ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధి కుమ్మరి సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి నాంపల్లి ప్రభాకర్, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్ మక్కపల్లి కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. వీణవంక బస్టాండ్ ఆవరణలో కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో గౌరవాధ్యక్షులు నల్లవెల్లి నవీన్, గణపతి, రంజిత్, మండలాధ్యక్షుడు ఆవునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చిలువేరు రమేశ్, ప్రధాన కార్యదర్శి మొండయ్య, కోశాధికారి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

శంకరపట్నం, మార్చి 13: తిమ్మాపూర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ 16 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనుపమ, గిర్దావర్ అరుణ, మహిళలు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు

కమాన్‌చౌరస్తా, మార్చి 13 : జిల్లా వ్యాప్తంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ముగిశాయి. ఈ క్రమంలో విద్యార్థులు ఇండ్లకు పయనమయ్యారు. బుధవారం నిర్వహించిన కెమిస్ట్రీ పరీక్షల్లో సైదాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షకు హాజరైన ఒక విద్యార్థి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతూ పట్టుబడినట్లు డీఐఈవో జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు. కాగా, రేకుర్తిలోని పరీక్ష కేంద్రాల నుంచి ఒక్కసారిగా విద్యార్థులు బయటికి రావడంతో భారీగా వాహనాలు నిలిచిపోయి, దాదాపు గంటపాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, జగిత్యాల నుంచి వచ్చే వాహనదారులు కొంతమేర అసహనానికి గురయ్యారు.

ఢిల్లీలో అన్నవరం దేవేందర్ కవితా గానం

కమాన్‌చౌరస్తా, మార్చి 13 : కేంద్ర సాహిత్య అకాడమీ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ 2024 న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న ప్రపంచ స్థాయి సాహిత్యోత్సవానికి కరీంనగర్‌కు చెందిన ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ హాజరై కవితాగానం చేశారు. నర్సీ మెహతా సభాఘర్‌లో ప్రఖ్యాత బీహారీ కవి మృత్యుంజయ సింగ్ అధ్యక్షతన 21వ శతాబ్దపు భారతీయ కవిత్వం అంశంపై కవి సమ్మేళనం నిర్వహించారు. ఇందులో తెలుగు కవిగా ప్రశ్న అనే కవితను ఆంగ్లంలోనూ తెలుగులోనూ 'ఐ షుడ్ గో దేర్' అనే ఆంగ్ల కవితను వినిపించారు. సదస్సులో సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ కే శ్రీనివాసరావు, తెలుగు విభాగం సలహా సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ మృణాలిని, సభ్యుడు బెల్లంకొండ ప్రసేన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వాసులకు తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కారాలు

దాస్యం సేనాధిపతి

బుర్ర మధుసూదన్ రెడ్డి

కమాన్‌చౌరస్తా, మార్చి 13 : జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ కవి, విమర్శకుడు దాస్యం సేనాధిపతికి వివిధ ప్రక్రియల విభాగంలో, అలాగే ఎస్సారార్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డికి పత్రికా వ్యాసాల రచన విభాగంలో తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారాలు ప్రకటించింది. ఈ మేరకు తెలుగు విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య తంగెడ కిషన్ రావు ఫోన్ ద్వారా బుధవారం సమాచారం ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ నెల 20న తెలుగు విశ్వవిద్యాలయంలో పురస్కారం ప్రదానం చేయనున్నారని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాకు చెందిన పలువురు కవులు, సాహితీ వేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

మత్స్యగిరీంద్రస్వామి ఆలయ హుండీ లెక్కింపు

శంకరపట్నం, మార్చి 13: కొత్తగట్టు శ్రీమత్స్యగిరీంద్రస్వామి ఆలయ హుండీ లెక్కింపు బుధవారం దేవాదాయ శాఖ పరిశీలకుడు సత్యనారాయణ సమక్షంలో చేపట్టారు. ఫిబ్రవరి 20 బ్రహ్మోత్సవాలు మొదలు మార్చి 8 మహాశివ రాత్రి వరకు మొత్తం రూ. 8,16,415 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో సుధాకర్ తెలిపారు. ఇందులో వేలం ద్వారా రూ. 2,22,000, టిక్కెట్ల ద్వారా రూ.1,90,211, హుండీ ద్వారా రూ. 4,04,204 ఆదాయం సమకూరినట్లు వెల్లడించారు. లెక్కింపులో చైర్మన్ మల్లారెడ్డి, ధర్మకర్తలు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

చిగురుమామిడి, మార్చి 13: మండలంలో పలు గ్రామాలకు సంబంధించిన అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులు ఆర్డీవోతో కలిసి బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాల్లో కిచెన్ షెడ్లు, టాయిలెట్స్, ఓపెన్ జిమ్‌ల నిర్మాణం లాంటి 18 పనుల కోసం ప్రభుత్వం రూ.91 లక్షలు మంజూరు చేయగా, ఆయా పనులను ఎంపీపీ కొత్త వినీతాశ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్ ఆర్డీవో మహేశ్వర్‌తో కలిసి ప్రారంభించారు. పంచాయతీరాజ్ డీఈ రవిప్రసాద్, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో మధుసూదన్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కాగా, కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ నాయకులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులతోపాటు కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తులం బంగారాన్ని అందజేయాలని ఎంపీటీసీ మిట్టపల్లి మల్లేశం కోరారు. ఈ విషయంపై జడ్పీటీసీ గీకురు రవీందర్, కాంగ్రెస్ నాయకులు.. ఎంపీపీ కొత్త వినీతా శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ పెసరి జమున, మెడబోయిన తిరుపతితో వాగ్వాదానికి దిగారు.

దరఖాస్తుల ఆహ్వానం

విద్యానగర్, మార్చి 13 : కరీంనగర్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో తాత్కాలిక కాంట్రాక్టు పద్ధతిలో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సీనియర్ రెసిడెంట్ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వ వైద్య విద్యా సంచాలకులు అనుమతి ఇచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ శీల లక్ష్మీనారాయణ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు కాలేజీ వెబ్‌సైట్‌లో అప్లికేషన్ ఫారం డౌన్‌లోడ్ చేసుకుని, గురువారం ప్రభుత్వ వైద్య కళాశాలలో పూర్తి చేసిన ఫారం రెండు సెట్ల జిరాక్స్ కాపీలను అందజేయాలన్నారు. 15న ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు.

గ్రామంలోకి వచ్చిన జింక

వీణవంక, మార్చి 13: కనపర్తి గ్రామ శివారు అటవీ ప్రాంతం నుంచి గ్రామంలోకి బుధవారం జింక రాగా, మాజీ సర్పంచ్ పర్లపెల్లి రమేశ్, మాజీ ఉపసర్పంచ్ దేవేందర్‌రెడ్డి, గ్రామస్తులు పట్టుకొని పంచాయతీ కార్యాలయంలో ఉంచి, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీశాఖ డివిజన్ రేంజ్ ఆఫీసర్ రాజేశ్వర్‌రావు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని జింకను స్వాధీనం చేసుకొని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బీర్బల్, జమ్మికుంట బీట్ ఆఫీసర్ అనంత రాములు, గ్రామస్తులు ఉన్నారు.

ఆలయానికి దేవతా విగ్రహాలు అందజేత

వీణవంక, మార్చి 13: వల్భాపూర్ గ్రామంలోని అభయాంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన ఈద ప్రేమ్ సాగర్‌రెడ్డి-శైలజ దంపతులు సీతారామలక్ష్మణ విగ్రహాలను ఆలయానికి అందజేశారు. రూ.లక్షల విలువైన పంచలోహ విగ్రహాలను సమకూర్చిన వారిని గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, నాయకులు నలుబాల భిక్షపతి, నాంపెల్లి కుమారస్వామి పాల్గొన్నారు.

13 మంది ఇన్‌స్పెక్టర్లకు స్థానచలనం

రాంనగర్, మార్చి 13: మల్టీ జోన్ పరిధిలో 13 మంది ఇన్‌స్పెక్టర్లకు స్థాన చలనం కల్పిస్తూ బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇందులో కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ముగ్గురు సీఐలకు స్థాన చలనం కలిగింది. హుజూరాబాద్ టౌన్ సీఐ రమేశ్‌ను ఐజీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొనగా, ఆయన స్థానంలో ఏ రాంబాబు హుజూరాబాద్ ఇన్‌స్పెక్టర్‌గా రానున్నారు. 10 రోజుల క్రితమే కరీంనగర్ టూటౌన్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఓ రమేశ్‌ను కూడా ఐజీ కార్యాలయానికి అటాచ్ చేయగా, ఆయన స్థానంలో సీసీఎస్‌లో పనిచేస్తున్న విజయ్ కుమార్‌కు బాధ్యతలు అప్పగించారు. జగిత్యాల స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు చందుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ కాగా, మంచిర్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ కరీంనగర్ సీసీఎస్‌కు రానున్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

అన్నదానం చేస్తున్న జాగృతి నాయకులు

కమాన్‌చౌరస్తా/ హౌసింగ్‌బోర్డు కాలనీ, మార్చి 13 : భారత్ జాగృతి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు బుధవారం కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లి రైల్వే ట్రాక్ దగ్గర గల అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. వృద్ధాశ్రమంలో కేకు కట్ చేసి, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జాడి శ్రీనివాస్ మాట్లాడుతూ, కల్వకుంట్ల కవిత జన్మదినం జాగృతి శ్రేణులకు గొప్ప పండుగని చెప్పారు. కార్యక్రమంలో భారత్ జాగృతి కరీంనగర్ జిల్లా నాయకులు బాలసంకుల అనంతరావు, గాలిపెల్లి రత్నాకరాచారి, ఎంఏ రజీ, ఉయ్యాల విష్ణువర్ధన్, కలకుంట్ల జలజ, పవన్, వృద్ధాశ్రమ వార్డెన్ రవీంద్రాచారి, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే భగత్‌నగర్ చౌరస్తాలో భారత్ జాగృతి యువత ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. నాయకులు ఉయ్యాల విష్ణువర్ధన్ గౌడ్, సత్తు సంతోష్, వంగపల్లి సందీప్ రెడ్డి, బల్మూరి పూర్ణచందర్‌రావు, పవన్ చారి పాల్గొన్నారు.

తపాలా సేవలను వినియోగించుకోవాలి

హుజూరాబాద్ టౌన్, మార్చి13: తపాలా సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పెద్దపల్లి తపాలా శాఖ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్ సూచించారు. హుజూరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో తపాలా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న స్కీమ్‌ల గురించి వివరించారు. వివిధ పథకాల అమలులో అత్యుత్తమ ప్రతిభ చూపిన గ్రామీణ తపాలా ఉద్యోగులను సత్కరించారు. కార్యక్రమంలో జమ్మికుంట ఐపీ ఏ మోహన్, హెడ్ పోస్ట్ మాస్టర్ యూ మహేందర్, జమ్మికుంట, హుజూరాబాద్ సబ్ డివిజన్ల తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

వీణవంక, మార్చి 13: మామిడాలపల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మూల రజిత-పుల్లారెడ్డి, హెచ్‌ఎం శోభారాణి మాట్లాడుతూ, విద్యార్థులు పట్టుదలతో చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యాకమిటీ మాజీ చైర్‌పర్సన్ గట్టు లక్ష్మి-రాజేందర్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఉపాధ్యాయులు సరితారాణి, రాజేశ్వరరావు, సురేందర్, సరోజన, సంగీత, సుజాత, రాము, శ్యామల, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు పాదపూజ

వీణవంక, మార్చి 13: ఎలుబాక గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా డీఈవో జనార్దన్‌రావు హాజరై మాట్లాడారు. విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. విద్యార్థులు వేద పండితుల సమక్షంలో తమ తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. అనంతరం ఆటపాటలతో అందరినీ అలరించారు. కార్యక్రమంలో మామిడాలపల్లి జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం శోభారాణి, పాఠశాల హెచ్‌ఎం అంజిరెడ్డి, ఉపాధ్యాయులు పావని, జయేందర్‌రెడ్డి, వేణు, సతీశ్‌కుమార్, సత్యనారాయణ, రామస్వామి పాల్గొన్నారు.

'పారమిత'లో వీడ్కోలు సంబురాలు



జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభిస్తున్న ప్రసాద రావు

కమాన్‌చౌరస్తా, మార్చి 13: జిల్లా కేంద్రంలోని మంకమ్మతోట పారమిత ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సంబురాలు స్మృతి సంగ్రహ పేరుతో సంబురంగా నిర్వహించారు. ఈ వేడుకలను విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏ విధంగా సమాజంలో ప్రత్యేక స్థానం ఏర్పరుచుకోవాలో చైర్మన్ సూచించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, రాకేశ్, అనూకర్ రావు, వినోదరావు, వీయూఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే మృతికి వినోద్‌కుమార్ సంతాపం

కార్పొరేషన్, మార్చి 13: మాజీ ఎమ్మెల్యే నెమురుగొమ్ముల సుధాకర్‌రావు మృతికి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో ప్రగాఢ సంతాపం తెలిపారు. సుధాకర్‌రావు వైద్యుడిగా, ఎమ్మెల్యేగా ఎంతో ప్రజా సేవ చేశారని పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

బాబ్లీ కేసులో బిలోలి కోర్టుకు ఎమ్మెల్యేల హాజరు

కార్పొరేషన్, మార్చి 13 : బాబ్లీ కేసు విషయంలో బుధవారం మహారాష్ట్రలోని బిలోలి సేషన్ కోర్టుకు కరీంనగర్, పెద్దపల్లి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, సీహెచ్ విజయరమణారావు, ప్రకాశ్‌గౌడ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే హన్మంతుషిండే, ఎస్ రత్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ, బాబ్లీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్ష నేత చంద్రబాబుతో కలిసి ఆందోళన చేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రాంత రైతుల భూములు ఎడారిగా మారుతుంటే చూస్తూ ఉండలేక ఆనాడు బాబ్లీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ధర్నా, ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు గుర్తు చేశారు. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం తమపై లాఠీచార్జీ చేయడంతోపాటు నాన్‌బెయిల్ కేసులు కూడా పెట్టిందన్నారు. శ్రీరాంసాగర్‌పై ఆధారపడి ఉన్న లోయర్ మానేరు డ్యాం, మిడ్ మానేరు ప్రాజెక్టులకు నీరు రాకుండా అప్పటి ఈ ప్రాజెక్టు అడ్డుపడిందన్నారు. కోర్టులు ఏ తీర్పు ఇచ్చినా గౌరవిస్తామని, న్యాయస్థానాలపై గౌరవం ఉందన్నారు.

అర్జీల స్వీకరణకు మరిన్ని కౌంటర్లు

కార్పొరేషన్, మార్చి 13: జీరో కరెంటు బిల్లు విషయంలో నగరపాలక సంస్థ పరిధిలో నుంచి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తుండడంతో వాటిని స్వీకరించేందుకు బల్దియా కార్యాలయంలో మరిన్ని ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసింది. ఇప్పటికే నగరంలో ఎనిమిది కేంద్రాల్లో ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేయగా.. సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రానికే పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తున్నారు. దీంతో సదరు కేంద్రంలోనే మరో తొమ్మిది కౌంటర్లను ప్రారంభించారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కౌంటర్లు పని చేస్తాయని అధికారులు తెలిపారు.

ఆధార్ ఉచిత అప్‌డేట్ గడువు పొడిగింపు

కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 13: ఆధార్ ఉచిత అప్‌డేట్ గడువు నేటితో ముగియనుండగా, జూన్ 14 వరకు తిరిగి పొడిగిస్తూ భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ బుధవారం ఉత్తర్వులు విడుదల చేసినట్లు ఆధార్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కొద్ది నెలలుగా ఆధార్ అప్‌డేట్ చేసుకునేందుకు సెంటర్లకు వెల్లువెత్తుతున్న ప్రజలను చూసి గడువు పొడిగించినట్లు వెల్లడించారు. ఉడాయ్ కల్పించిన ఈ అవకాశాన్ని ఆధార్‌కార్డు దారులు వినియోగించుకోవాలని కోరారు.

సహకార సంఘ అభివృద్ధికి సహకరించాలి

కరీంనగర్ రూరల్, మార్చి 13: దుర్శేడ్ సింగిల్ విండో అభివృద్ధికి అందరూ సహకారం అందించాలని చైర్మన్ తోట తిరుపతి కోరారు. బుధవారం సంఘం సర్వసభ్య సమావేశం సొసైటీ చైర్మన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సీఈవో 2022-23-2023-24 వార్షిక ఆడిట్ లెక్కలను చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, మొగ్దుంపూర్‌లో రైస్ మిల్లు ఏర్పాటు చేస్తున్నామని, స్థలం సేకరణ జరిగిన వెంటనే నిర్మాణం ప్రారంభించనున్నట్లు తెలిపారు. సభ్యులు పలు అంశాలను ప్రస్తావించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ పీ లావణ్య, వైస్ చైర్మన్ గోనె నర్సయ్య, డైరెక్టర్లు కందుల రమేశ్‌గౌడ్, గాజుల అంజయ్య, బిజిలి పోచాలు. ఎర్ర అంజమ్మ, కుంభం అంజలి, దాడి లచ్చయ్య, వేల్పుల రమేశ్, దుర్శేడ్ మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు, రాజ్‌కమల్, రవి. హరికృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

గంగాధర, మార్చి 13 : కాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోల విక్రమ్, కుంట రమేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, బుధవారం బాధిత కుటుంబాలను నాయకుడు తూడి లచ్చయ్య పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. లచ్చయ్యకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ టీఎల్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు

గంగాధర, మార్చి 13 : గంగాధర లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో బుధవారం 8, 9, 10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కెప్టెన్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి ప్రణాళిక ప్రకారం చదవడంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు శ్రీరాం శ్రవణ్, రాజరాజేశ్వరి, శశికళ, ప్రధానోపాధ్యాయిని కమల తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల వితరణ

హుజూరాబాద్ టౌన్, మార్చి 13: పట్టణంలోని విజ్ఞాన్ నెక్స్ట్‌జెన్ పాఠశాల యాజమాన్యం బుధవారం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు తదితర 10 రకాల వస్తువులను వితరణ చేసింది. పరీక్షల సందర్భంగా హాల్ టికెట్స్ కోసం వచ్చిన విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేయడంతోపాటు స్థానిక సరస్వతీ ఆలయానికి తీసుకువెళ్లి అర్చన చేయించారు. ఇక్కడ పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ఉన్నారు.

మెస్‌చార్జీలు విడుదల చేయాలి

కలెక్టరేట్, మార్చి 13: పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలు, ఉపకార వేతనాలు సత్వరమే విడుదల చేసి, సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులను ఆదుకోవాలని నవతెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

తెలంగాణచౌక్/ హుజూరాబాద్ టౌన్, మార్చి13: రాష్ట్రంలో రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ 57 ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బాణాల రాజారామ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్సీలతో కలిసి ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌తో ఉపకులాలకు ప్రయోజనం శూన్యమని పేర్కొన్నారు. అలాగే హుజూరాబాద్ పట్టణంలో ఎస్సీ 57 ఉపకులాల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి సిరిపాటి వేణు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తన తప్పుడు నిర్ణయాన్ని మార్చుకొని ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ 57 ఉపకులాల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు గడ్డం సమ్మయ్య, నాయకులు చింతల అంజి, వానరాశి జాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల శ్రమదానం

సైదాపూర్, మార్చి13: లస్మన్నపల్లిలో సింగాపూర్ వీఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో భాగంగా విద్యార్థులు శ్రమదానం చేశారు. గ్రామంలోని వీధుల్లో చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. ప్లాస్టిక్ కవర్ల వాడకంతో కలిగే అనర్థాలను గ్రామస్తులకు వివరించారు. పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, మాజీ సర్పంచ్ కాయిత రాములు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తిరుపతి, మెంబర్లు కోమల, పోతిరెడ్డి హరీశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలకు బస్ సౌకర్యం పునరుద్ధరణ

సైదాపూర్, మార్చి13: మండలంలోని వెన్నంపల్లి, సోమారం, ఎక్లాస్‌పూర్ గ్రామాలకు బస్‌సౌకర్యాన్ని పునరుద్ధరించారు. గతంలో ఆయా గ్రామాల ప్రజలు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి బస్ సౌకర్యం కల్పించాలని విన్నవించగా, ఆయన ఆదేశాల మేరకు ఆర్టీసీ అధికారులు హుజూరాబాద్ నుంచి హుస్నాబాద్ వరకు వెన్నంపల్లి, సోమారం, ఎక్లాస్‌పూర్ నుంచి దుద్దనపల్లి మీదుగా బస్ సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా మహిళలు బస్ సౌకర్యం పునరుద్ధరణపై సంతోషం వ్యక్తం చేశారు. పలువురు కొబ్బరికాయలు కొట్టారు. పొన్నం ప్రభాకర్‌కు కాంగ్రెస్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

'స్కూల్ పరిసరాల్లో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయొద్దు'

సైదాపూర్, మార్చి13: అమ్మనగుర్తి హైస్కూల్ పరిసరాల్లో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయవద్దని బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు గోనెల శ్రీనివాస్, నాయకులు కోరారు. బుధవారం వారు గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ, పాఠశాల పరిసరాల్లో సబ్ స్టేషన్ ఉంటే విద్యార్థులకు అసౌకర్యంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం గ్రామస్తుల సూచనల మేరకు మరోచోట నిర్మించాలన్నారు.